



# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 19-04-2024 సంపుటి : 06 సంచిక : 218 పేజీలు : 8 వెల : రూ 3-00


# హాట్ హాట్ గా తెలుగు రాజకీయాలు

విజయవాడ, ఏప్రిల్ 18 తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలు మరో దశకు చేరుకున్నాయి. ఇవాళ్టి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ప్రచారం పీక్‌లో ఉంది. ఇప్పుడు నామినేషన్ ప్రక్రియ కూడా ప్రారంభమవుతున్న వేళ రాజకీయం మరింత హాట్ హాట్‌గా మారుబోతంది. ఆంధ్రప్రదేశ్ 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజకవ ర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి నోటిఫికేషన్ ఇవాళ జారీ కానుంది. ఇవాళ మంచి రోజు కావడంతో చాలా మంది అభ్యర్థులు గురువారం నామి నేషన్ వేసేందుకు సన్నద్ధమవుతున్నారు. నామినేషన్ల స్వీకరణకు జిల్లా యంత్రాంగం సంసిద్ధమైంది. వారితో బుధవారం ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా సమావేశం నిర్వహించారు. ఈ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ వారం పాటు అంటే 25వ తేదీ వరకు కొనసాగనుంది. 25వ తేదీ వరకు స్వీకరించిన నామినేషన్లను అధికారులు పరిశీలిస్తారు. 26 వరకు వాటిని స్క్రూట్నీ చేస్తారు. ఇంతలో ఎవరైనా తమ నామినేషన్లు ఉపసంహరించుకోవాలంటే ఏప్రిల్ 29 వరకు గడువు విధించారు. ఆలోపు నామినేషన్లు వెనక్కి తీసుకోవచ్చు. అనంతరం ఫైనల్‌గా పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారుల ప్రకటిస్తారు. వారి మధ్య మే 13నపోలింగ్ నిర్వహించారు. జూన్ 4న ఫలితాలు ప్రకటిస్తారు. లోక్‌సభకు పోటీ చేసే అభ్యర్థులు పాతిక వేలు, అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థి 10 వేల రూపాయల డిపాజిట్ చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అందులో సగం చెల్లిస్తే సరిపోతుంది. లోక్‌సభ అభ్యర్థులు జిల్లా కలెక్టరేట్‌లో, అసెంబ్లీ అభఅయర్థులు నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో నామినేష పత్రాలు అధికారులకు అందిస్తారు. ఈ సందర్భంగా ఎలాంటి ఊరేగింపులు, హడావిడి లేకుండా అభ్యర్థులు రావాల్సి ఉంటుంది. అన్నింటినీ అధికారులు రికార్డు చేయనున్నారు. ప్రతి అభ్యర్థి నాలుగు సెట్ల వరకు నామినేషన్లు వేయొచ్చు. ఎమ్మెల్యే అభ్యర్థి ఫాం



2బీ, లోక్‌సభకు పోటీ చేసే అభ్యర్థి ఫాం2 ఏ సమర్పించాలి. ఇవి నామినేషన్ గడువు తీరేలోపు ఎప్పుడైనా సమర్పించవచ్చు. నామినేషన్ రోజే ఇవ్వాలే రూల్ లేదు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కచ్చితంగా తమతోపాటు కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలు అందజేయాలి. దీన్ని ఫాం 26 స్టాంప్ పేపర్‌తో కలిపి ఇవ్వాలి. ఇది పది రూపాయల కంటే ఎక్కువ విలువ కలిగి ఉండాలి. తప్పనిసరి పరిస్థితిలో ఈ స్టాంప్ పేపర్ కూడా వాడుకోవచ్చు. ఈ ఫాంలో ఆస్తులు, అప్పులతోపాటు కేసుల వివరాలు ప్రకటించాలి. ఇది నామినేషన్ వేసిన రోజే ఇవ్వాలనే రూల్ లేదు. నామినేషన్ స్వీకరణ గడువు ముగిసేలోపు ఎప్పుడైనా ఇవ్వొచ్చు. ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీలు ప్రతి అభ్యర్థికి బీఫాం ఇస్తాయి. తమ పార్టీ తరఫున ఆ వ్యక్తే అభ్యర్థిగా ధ్రువీకరిస్తూ ఇచ్చే పత్రం ఇది. నామినేషన్ టైంలో ఆయా అభ్యర్థుల పార్టీ గుర్తును కూడా నామినేషన్లో పొందుపరచాలి. స్వతంత్ర అభ్యర్థులైతే ఎన్నికల సంఘం విడుదల చేసిన ఫ్రీ సింబల్స్‌లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. నేరుగా నామినేషన్ ఇవ్వలేని పరిస్థితిలో అభ్యర్థులు సువిధ యాప్ ద్వారా నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చు. అయితే వాటిని తర్వాత ఆర్వోకు స్వయంగా అభఅయర్థి వెళ్లి ఇవ్వాల్సి ఉంటుంది. ఇది గడువు లోపు జరగాలి. లేకుంటే ఆ నామినేషన్‌ను ప్రతిపాదనకు తీసుకోరు. నేరుగా నామినేషన్లు మాత్రం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకుంటారు. సెలవు రోజుల్లో నామినేష్లను స్వీకరించరు. ఒక వ్యక్తి ఎమ్మెల్యేగా లేదా ఎంపీగా పోటీ చేయాలంటే ఆ నియోజకవర్గంలో ఉండే ఓటర్లు ప్రపోజ్ చేయాలి. ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థికి అయితే ఒక ఓటర్లు ప్రతిపాదిస్తే సరిపోతుంది. అలా ప్రతిపాదిస్తూ నామినేషన్ పత్రంపై సంతకం చేయాల్సి ఉంటుంది. స్వతంత్రంగా పోటీ చేసే వాళ్లకు మాత్రం 10 మంది ఓటర్లు సంతకాలు చేయాలి. ఒక అభ్యర్థికి సపోర్ట్ చేసిన వ్యక్తి మరొక అభ్యర్థికి సపోర్ట్ చేయకూడదనే రూల్ ఏమీ లేదు.

## ఎపిలో విస్తృతంగా సోదాలు

### భారీగా లిక్కర్ డంప్ స్వాధీనం

ఒంగోలు,ఏప్రిల్18: దేశవ్యాప్తంగా ఎన్నికల వేళ సోదాలు విస్తృతంగా చేపట్టారు. ఎన్నికల్లో డబ్బుతో పాటు మాదక ద్రవ్యాలు, ఇతర తాయిలాల ప్రభావాన్ని నిరోధించేందుకు శక్తికి మించి పని చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీలో చేపట్టిన తనిఖీల్లో.. ప్రకాశం జిల్లాలో అక్రమంగా పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన లిక్కర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్శి నియోజకవర్గం ముండ్లమూరులోని గవర్నమెంట్ మద్యం షాపు నుంచి కారులోకి మద్యం కేసులు డంప్ చేస్తుండగా.. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడి చేసి 20 కేసులను పట్టుకున్నారు. కారు డ్రైవర్ శ్రీరామ్ కొండయ్యను అదుపులోకి తీసుకొని విచారించగా.. మండలంలోని పెదఉల్లగల్లు పంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్‌కు తీసుకెళుతున్నట్లు చెప్పాడు. ఆ ప్రాంతంలో నివాసం ఉండే ఈరం రెడ్డి మాలకొండారెడ్డి ఇంట్లో తనిఖీ చేయగా 223 లిక్కర్ కేసులు బయట పడ్డాయి. ముండ్లమూరు, పెదఉల్లగల్లు, మారెళ్ల గ్రామాల్లోని గవర్నమెంట్ లిక్కర్ షాపుల నుంచి ఈ మద్యాన్ని నిందితులు సేకరించారు. మాలకొండారెడ్డి, మద్యం రవాణా చేసేందుకు యత్నించిన డ్రైవర్ కొండయ్య, వీరికి సహకరించిన చిన్నబాల అనే వ్యక్తి, మూడు షాపుల్లో పనిచేస్తున్న సూపర్‌వైజర్లు గండి జక్రయ్య, షేక్ అంజిబాబు, గోపిరెడ్డి వెంకటరెడ్డిల తో పాటు ఆరుగురు సేల్స్‌మన్‌పై కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ వెల్లడించారు. అంజిబాబులు తప్ప మిగిలిన వారిని అరెస్టు చేశామన్నారు. 11,825 లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ రూ. 20.63 లక్షలు ఉంటుందని అధికారులు వివరించారు.

# ఎన్నికల కోసమే కోటను వదిలి వస్తున్న జగన్



### బాబు, జగన్‌లతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు
### కాంగ్రెస్ మాత్రమే ప్రత్యేకహోదా ఇచ్చి తీరుతుంది
### మడకశిర అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు
### హంద్రీనీవాను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు
### ఎన్నికల ప్రచారంలో షర్మిల విమర్శలు

అనంతపురం,ఏప్రిల్18: వైఎస్ఆర్ హయాంలో హంద్రీనీవా ప్రాజెక్టు 90 శాతం పూర్తి అయిందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అధికారంలోకి వస్తే ప్రాజెక్టు పూర్తి చేసి 127 చెరువులకు నీళ్లు ఇస్తామని చెప్పిన వైకాపా.. ఆ హామీని మరిచిందని విమర్శించారు. ఇండస్ట్రియల్ కారిడార్ తీసుకొస్తామన్నారని.. ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. లెదర్ పార్కు హామీని సైతం మరిచారని ఆరోపించారు. మడకశిర నియోజకవర్గం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మిస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అనంతపురం జిల్లా మడకశిరలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు.'ఏపీకి ప్రత్యేక హోదా సంజీవని లాంటిది. దానితో వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. కానీ ఈ విషయంలో భాజపా మోసం చేసింది. కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాలను సీఎం జగన్ తాకట్టు పెట్టారు. ఒక్క సీటు లేని భాజపా.. రాష్ట్రంలో రాజ్యమేలుతోంది. ఏపీ గురించి పట్టించుకోని జగన్ అవసరమా? హోదా ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమే. ఈ హామీని ఏఐసీసీ మేనిఫెస్టోలో కూడా పెట్టింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చాక 2.25 లక్షల ఉద్యోగాల భర్తీపై తొలి సంతకం చేస్తాం. ప్రతి మహిళ పేరు మీద రూ.5 లక్షలతో పక్కా ఇళ్లు నిర్మిస్తాం. వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ అందిస్తాం. పెద్ద కోటలు కట్టుకొని అందులో ఉండే జగన్.. ఎన్నికలు ఉన్నాయని 'సిద్ధం' పేరుతో బయటకు వస్తున్నారు. ఏనాడైనా ప్రజల సమస్యలను ఆయన విన్నారా ? వైఎస్ఆర్ హయాంలో ప్రజా దర్బార్ ఉండేది. వారసుడి పాలనలో ఎక్కడికి పోయిందని షర్మిల నిలదీశారు. ఎన్నికలు ఉన్నాయని జగన్ సిద్ధం అంటూ బయటకు వస్తున్నారని... పెద్ద పెద్ద కోటలు కట్టుకొని ఉంటున్నారని వైఎస్ షర్మిల విమర్శించారు. ప్రజల సమస్యలు ఏనాడైనా విన్నారా? అని ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ కారిడార్ అన్నాడు. ఒక్క పరిశ్రమ రాలేదు. రఘువీరా హయాంలో భూ సేకరణ జరిగింది. భూములు ఉన్నా పరిశ్రమలు రాలేదు. లేదర్ పార్క్ అన్నాడు. మరిచారు. మడక శిర నియోజక వర్గం చుట్టూ రింగ్ రోడ్ అన్నారు...మరిచారు. గత 10 ఏళ్లుగా ఈ నియోజక వర్గాన్ని టిడిపి, వైకాపా మోసం చేసింది.హోదా వచ్చి ఉంటే వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. హోదా విషయంలో బీజేపీ మోసం చేసింది. అయినా బీజేపీ తో బాబు, జగన్ పోటీలు పడి పొత్తులు పెట్టుకుంటున్నారు. పొత్తులు, తొత్తులకు ఓటు వేయడం అవసరమా? బీజేపీకి గులాం గిరీ చేస్తున్నారు. బీజేపీకి బానిసలుగా మారారు. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు. ఒక్క సీటు లేని బీజేపీ రాష్ట్రంలో రాజ్యం ఏలుతుంది. బాబుకి ఓటు వేసినా బీజేపీకి వేసినట్లే. జగన్ కి ఓటు వేసినా బీజేపీ ఓటు వేసినట్లే. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టిన బీజేపీ, బాబు, జగన్ లు ఈ రాష్ట్రానికి అవసరమా? హోదా ఇవ్వని, మోసం చేసిన ఈ పార్టీలు మనకు అవసరమా? ప్రత్యేక హోదా ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు.

# బూతులు మాట్లాడినట్లు నిరూపిస్తే.. బాబు, పవన్‌కు పేర్ని నాని సవాల్



తాడేపల్లి: మచిలీపట్నంలో చంద్రబాబు మాట్లాడిన ప్రతి మాట అబద్ధమేనని మాజీ మంత్రి పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్జితో మాట్లాడి తోట త్రిమూర్తులుకి బెయిల్ ఇప్పించారని అబద్ధం చెప్పాడని మండిపడ్డారు.శిరోముండనం కేసు 1996లో జరిగిందని, ఆ ఘటన జరిగినప్పుడు తోట త్రిమూర్తులు టీడీపీలోనే ఉన్నారు కదా అని ప్రశ్నించారు. 1995 నుంచి 2020 వరకు తోట త్రిమూర్తులు టీడీపీలో లేరా అని బాబును నిలదీశారు. ఈ కేసులో ముద్దాయిగా ఉన్నప్పుడు త్రిమూర్తులు టీడీపీ నుంచి పోటీ చేసిన విషయాన్ని పేర్ని నాని గుర్తుచేశారు.చంద్రబాబులాగా అసహ్యంగా మాట్లాడే నాయకులు ఎవరైనా ఉంటారా అని మండిపడ్డారు. తనకు బూతులు తిట్టడానికి మంత్రి పదవి ఇచ్చారని అంటున్నారని, తాను ఏనాడు చంద్రబాబు, పవన్‌లను బూతులు తిట్టలేదని చెప్పారు. ఒకవేళ తాను బూతులు మాట్లాడి ఉంటే నిరూపించాలంటూ సవాల్ విసిరారు. బాబుకు వయసు పెరిగింది కానీ.. ఏం మాట్లాడాలో తెలియలేదని విమర్శించారు. 4 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు బందర్‌కు ఏం చేశారని ప్రశ్నించారు.బందర్‌కు పూర్వవైభవం రావడానికి కారణం సీఎం జగన్ అని పేర్ని నాని తెలిపారు.

# ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

### పలుచోట్ల అభ్యర్థుల నామినేషన్లు దాఖలు

హైదరాబాద్/విజయవాడ,ఏప్రిల్18:తెలుగు రాష్ట్రాల్లో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. తొలిరోజు వివిధ పార్టీలకు చెందిన కీలక నేతలు భారీ ర్యాలీలతో ఆర్వో కార్యాలయాల వద్దకు చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించారు. దీంతో అక్కడ కోలాహలం నెలకొంది. నోటిఫికేషన్ విడుదల కావడంతో ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లను కార్యాలయాల్లో రిటర్నింగ్ అధికారులు స్వీకరించారు. ఏపీలోని ఒంగోలు లోక్‌సభ స్థానానికి తెదేపా అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కర్నూలు ఎంపీ అభ్యర్థిగా బస్తిపాడు నాగరాజు (తెదేపా), విజయవాడ పశ్చిమ శాసనసభ స్థానానికి భాజపా తరఫున కేంద్ర మాజీ మంత్రి సుజనాచౌదరి నామినేషన్లు వేశారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి (తెదేపా), బుట్టా రేణుక (వైకాపా), శ్రీశైలం అభ్యర్థిగా శిల్పా చక్రపాణిరెడ్డి (వైకాపా).. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (తెదేపా), ఎన్టీఆర్ జిల్లా గన్నవరం అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు (తెదేపా) నామినేషన్ పత్రాలను ఆర్వోకి సమర్పించారు. తెలంగాణలో మల్కాజిగిరి లోక్‌సభ స్థానానికి భాజపా తరఫున మాజీ మంత్రి ఈటల రాజేందర్ నామినేషన్ వేశారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణ (భాజపా), నల్గొండ లోక్‌సభ అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి (భాజపా) నామినేషన్లు దాఖలు చేశారు. భువనగిరి స్థానానికి ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేశారు.

# సిఎం జగన్‌పై రాయి దాడి కేసు

### వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

విజయవాడ,ఏప్రిల్18: సీఎం జగన్‌పై రాయిదాడి కేసులో అనుమానితుడిని విజయవాడ అజిత్‌సింగ్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం యువకుడిని కోర్టులో హాజరుపర్చారు. సీఎంపై రాయి విసిరింది అతనేనని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు పోలీసులు సింగ్‌నగర్ వడ్డెర కాలనీకి చెందిన ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే. మరో వైపు.. రాయి దాడి వ్యవహారంపై విజయవాడ కోర్టులో పిటిషన్ దాఖలైంది. పోలీసుల అదుపులో ఉన్న ఆరుగురి వివరాలు తెలపాలంటూ న్యాయవాది సలీం ఈ పిటిషన్ వేశారు. న్యాయవాది కమిషనర్‌ను నియమించాలని పేర్కొన్నారు. ఇంకెవరిని ఇరికిస్తారో అనే భయంతో కాలనీ వాసులు కొందరు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. రెండు, మూడు వీధులు జన సంచారం లేక నిర్మానుష్యంగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో పోలీసుల అదుపులో ఉన్న అనుమానితుల వివరాలు తెలపాలంటూ న్యాయవాది సలీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# సీఎం జగన్ హత్యకు కుట్ర జరిగింది : రిమాండు రిపోర్టు

### సీఎం జగన్‌పై దాడి కేసులో రిమాండ్ రిపోర్ట్
### కచ్చితంగా హత్య చేసేందుకు కుట్ర జరిగింది
### ముఖ్యమంత్రి కోసం పక్కాగా స్కెచ్ గీసుకున్నారు
### కాల్‌డేటా, సిసిటివి ఫుటేజ్‌లో విస్తుపోయే విషయాలు

దాడి వెనుక సీఎం జగన్‌ను చంపాలన్న ఉద్దేశం ఉందని పోలీసులు వెల్లడించారు. సీఎంను హత్య చేయాలనే వేముల సతీష్ పదునైన రాయితో దాడి చేసినట్లు తెలిపారు. అయితే అదృష్టవశాత్తు సీఎం జగన్‌కు పెద్దగాయం కాలేదన్నారు.సీఎం జగన్‌పై దాడి చేసిన నిందితుడిని గుర్తించామని తెలిపారు పోలీసులు. కాల్ డేటా, సీసీటీవీ ఫుటేజీలో కూడా నిందితుడి కదలికలు స్పాట్‌లో ఉన్నట్లు నిర్ధారించినట్లు చెప్పారు. తమకు వచ్చిన



సమాచారంతో అన్ని ఆధారాలు సేకరించి నిందితుడ్ని అరెస్టు చేశామన్నారు. 17వ తేదీన నిందితుడిని రాజరాజేశ్వరిపేటలో అరెస్ట్ చేసి సెల్‌ఫోన్ సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.సీఎంపై దాడి చేయాలని నిందితుడు ముందస్తుగా పథకం వేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసులో ఏ2 ప్రోద్బలంతో.. నిందితుడు సతీష్ కుట్ర చేసి దాడికి పాల్పడినట్లు గుర్తించినట్లు తెలిపారు. సీఎంను చంపాలనే సున్నితమైన తలభాగంపై దాడి చేసినట్లు చెప్పారు.

# బాబు, రేవంత్ మరోసారి కుమ్మక్కయ్యారు: ఎమ్మెల్యే ఆర్కే

ఢిల్లీ: చంద్రబాబు, రేవంత్ రెడ్డి మరోసారి కుమ్మక్కయ్యారంటూ మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి. ఓటుకు నోటు కేసుపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది.అయితే. కేసును వాయిదా వేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఇదే చివరి అవకాశమని, మళ్లీ వాయిదాలు ఇచ్చేదిలేదంటూ సుప్రీంకోర్టు స్పష్టం చేస్తూ.. జూలై 24కు విచారణను వాయిదా వేసింది.విచారణ అనంతరం ఎమ్మెల్యే ఆర్కే సాక్షి మీడియాతో మాట్లాడుతూ, "ఒక ఓటుకు ఐదు కోట్లు బేరం పెట్టుకున్న చంద్రబాబు ఆడియో బయటపడింది. 50 లక్షలు ఇస్తూ పట్టుబడ్డ వ్యక్తి రేవంత్ రెడ్డి. ప్రపంచమంతా చూస్తుండగానే డబ్బు ఇచ్చారు. అన్ని సాక్షాలు ఉన్న ఈ కేసు ముందుకు సాగకపోవడానికి కారణం వ్యవస్థలను మేనేజ్ చేయడమే.

# సంపాదకీయం

శుక్రవారం 19-04-2024

## వివేకంతో ఓటేసే సమయమిది!

దేశంలో శుక్రవారం తొలిదశ సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ జరుగబోతున్నది. మరో ఐదేళ్ల పాటు మనమంతా ఎవరి పాలనలో ఉండాలో..ఎవరైతే ప్రజలకు, దేశానికి అవసరమో గుర్తించి ఓటేయడం అలవాటు చేసుకోవాలి. ఓటును అమ్ముకోవడమా లేక నమ్ముకోవడమా అన్నది భారతీయులు గుర్తించాలి. ఉన్నంతలో ఎవరు మంచో ..ఎవరు చెడో బేరీజు వేయాలి. ఆయా రాంగాలను తీసుకుని చర్చ చేయాలి. లేదా తెలిసిన వారితో చర్చించాలి. ఏడుదశల్లో జరిగే ఎన్నికల్లో అన్ని పార్టీల రంగు,రుచి ప్రజలకు తెలుసు. ప్రాంతీయ పార్టీలతో పాటు, జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిల పాలన కూడా చూశాం. ఇందులో ఎవరు ప్రజలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారో అన్నది చూడాలి. ఎందుకంటే గత పదేళ్ల మోడీ పాలనను బేరీజు వేసుకోవాల్సి ఉంటుంది. అలాగే అంతుకుముందు పదేళ్ల యూపిఎ పాలనను కూడా బేరీజు వేసుకో వాలి. మోడీ పదేళ్ల పాలనలో నిరుద్యోగం పెరిగిందే తప్ప తగ్గలేదు. నిరుద్యోగం రూపుమాపే చర్యలు తీసుకోలేదు. ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై జాతీయస్థాయి ఉద్యమం చేసేంతగా సమస్యలు ఏర్పడ్డాయి. విపక్షాలను కూడా ప్రజలు నమ్మడం లేదు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తున్నారా..అంటే అదీలేదు. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్దానికి కదిలినా ప్రజలు నమ్మడం లేదు. ఎందుకంటే రాష్ట్రాల్లో ఇష్టం వచ్చినట్లుగా పాలన చేస్తూ...అప్పుల ఊబిలోకి నెడుతూ.. డబ్బుల పందేరాన్ని సంక్షేమం, అభివృద్ధిగా చూపస్తున్న పాలకులు తీరును గుర్తించాలి. దేశంలో వివిధ సమస్యలపై ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసి పోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం ద్వారా పాలకుల దుర్నీతిని ఎండగట్టాలి. ఇప్పుడు ఓటుకాలం కనుక మనం ఆలోచించి ఓటేయాల్సి ఉంది. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతకృతను క్యాష్ చేసుకోవాలని బిజెపి చూస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో రేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు వస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై లెఫ్ట్ అనుబంధ సంస్థలు ముందునుంచీ ఉద్యమిస్తున్నా ఫలితం కానరావడం లేదు. ప్రజలు ఈ సమస్యలపై ఎవరికి వారు అంచనా వేసుకోవాలి. ఎవరికి ఓటు వేస్తే మన జీవితాలు, దేశం పదిలంగా ఉంటుందో ఆలోచన చేయాలి. గతంలో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢిల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమిం చేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వచ్చిన ఆఫలితం దక్కలేదు. ఈ సమస్యలన్నీ పోటీ చేస్తున్న అభ్యర్థుల ముందుంచాలి. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితి దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది. 2022 నాటికి రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ ప్రగ్భాలు పలుకుతున్నాడని, కానీ మరోపక్క గత ఏడాదిన్నరలో గ్రామీణ ప్రాంతాల వారి ఆదాయం తగ్గిందని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని విపక్షాలు గుర్తుచేశారు. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. దేశంలో రైతుల వద్ద భూములను బలవంతంగా లాక్కొంటున్నారు. నరేగా కేటాయింపులను 50శాతం తగ్గించారని, ఫలితంగా 20 రోజుల మాత్రమే పని ఉంటుందని అన్నారు. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారని, బిజెపి వారిపై దాడి చేస్తోందని విమర్శిస్తున్నారు. రైతులు, కార్మికులు సమస్యలతో సతమతమవుతున్నారని, మోడీ పాలన అన్ని రంగాల్లో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శలు పెరిగాయి. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోందని, ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారు. దేశం మొత్తంగా తిరోగమనంలో వుందని, అన్ని రంగాలను ధ్వంసం చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. నిరుద్యోగం పెరిగిందని, ఉన్న ఉద్యోగాలు పోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటీకరణ చూశారు. కార్పొరేట్ శక్తులను ప్రభుత్వ పాలనలోకి తీసుకొచ్చేందుకు మోడీ తహతహలాడుతున్నారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదు. ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయని మండిపడుతున్నారు. మొత్తంగా దేశంలో ప్రజలందరూ సమస్యలను ఎదుర్కొంటున్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. టోకు ధరల సూచి ఆందోళనకరంగా ఉంది. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి.

## బీజేపీ ఎంపీ తన కుమార్తెకు తండ్రని ఆరోపించిన మహిళపై కేసు



లక్నో: బీజేపీ ఎంపీ తన కుమార్తెకు తండ్రని ఒక మహిళ ఆరోపించింది. ఆ ఎంపీ భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆ మహిళతో సహా ఆరుగురు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ ఎంపీ రవి కిషన్ శుక్లా తన కుమార్తెకు తండ్రి అని అపర్ణా సోని అలియాస్ అపర్ణా ఠాకూర్ ఆరోపించింది. ముంబై పోలీస్ స్టేషన్‌లో దీని గురించి ఆమె ఫిర్యాదు చేసింది. ఏప్రిల్ 15న లక్నోలో మీడియా సమావేశం నిర్వహించడంతోపాటు ఈ విషయాన్ని వెల్లడించింది.కాగా, రవికిషన్ భార్య ప్రీతి శుక్లా మంగళవారం రాత్రి హజ్రత్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అండర్ వరల్డ్‌తో సంబంధాలున్నాయంటూ అపర్ణా ఠాకూర్ తనను బెదిరించడంతోపాటు రూ.20 కోట్లు డిమాండ్ చేసినట్లు ఆరోపించింది. డిమాండ్‌ను నెరవేర్చకపోతే తన భర్త రవి కిషన్‌ను తప్పుడు అత్యాచారం కేసులో ఇరికించి ఆయన ప్రతిష్టను దెబ్బతిస్తానని అపర్ణాతోపాటు ఇతరులు తనను బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఈ నేపథ్యంలో అపర్ణా ఠాకూర్, ఆమె భర్త రాజేష్ సోనీ, కూతురు షెనోవా సోనీ, కొడుకు సొనాక్ సోనీ, సమాజ్‌వాదీ పార్టీ నేత వివేక్ కుమార్ పాండేతోపాటు జర్నలిస్టు ఖుర్షీద్ ఖాన్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## పార్టీలో చేరికల చిచ్చు.. ఎమ్మెల్యే మేఘారెడ్డిపై దాడికి యత్నం



వనపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేఘారెడ్డిపై సొంతపార్టీ నాయకులే పెట్రోల్‌తో దాడికి యత్నించడం కలకలం రేపింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో పలువురు చేరడంతో ఆ పార్టీ సీనియర్ నేత చిన్నారెడ్డి వర్గీయులు హల్‌చల్ చేశారు. చేరికలను నిరసిస్తూ తాడిపర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గణేష్ గౌడ్, తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇంటి వద్ద ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో గణేష్ గౌడ్ తన ఒంటిపై పెట్రోల్ పోసుకోవడమే కాకుండా.. చేరికలపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డిపై పెట్రోల్‌తో దాడికి ప్రయత్నించి నానా హంగామా సృష్టించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆందోళన కారులను చెదరగొట్టారు. చిన్నారెడ్డి ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని మేఘారెడ్డి వర్గీయులు హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మేఘారెడ్డిపై పెట్రోల్‌తో దాడికి ప్రయత్నించిన కాంగ్రెస్ నాయకులుకాంగ్రెస్ పార్టీలో చేరికలపై మాట్లాడుతున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై పెట్రోల్‌తో దాడికి ప్రయత్నించిన తాడిపర్తి గ్రామానికి చెందిన చిన్నారెడ్డి వర్గీయుడు గణేష్ గౌడ్ అనుచరులు.

## గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు మరో నేత రాజీనామా


మేడ్చల్: తెలంగాణ అసెంబ్లీ? ఎన్నికల్లో ఓటమిపాలై అధికారంలో కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు నేతలు అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీలోకి క్యూ కడుతున్నారు. అయితే తాజాగా మరో నేత బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రటించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు తన రాజీనామా లేఖ పంపారు సుభాష్ రెడ్డి.



లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు మద్దతు ఇవ్వనున్నట్లు బేతి సుభాష్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల వేళ పలువరు కీలక నేతలు బీఆర్ఎస్‌ను వీడటం ఆ పార్టీని ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నగేందర్ ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. వారితో పాటు కే. కేశవరావు, పట్నం మహేందర్‌రెడ్డి వంటి పలువురు కీలక నేతలు కూడా బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి అధికార కాంగ్రెస్ కండువ కప్పుకున్నారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే దానం నగేందర్‌ను సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా నిలపటం గమనార్హం.

## నిప్పుల కొలిమిలా తెలంగాణ

### మండుటెండలతో భీతిల్లుతున్న ప్రజలు



ఆదిలాబాద్,ఏప్రిల్18 : మండుటెండలతో తెలంగాణ జిల్లాలు నిప్పుల కొలిమిగా తయార య్యాయి. భానుడి ప్రతాపానికి ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఏప్రిల్‌లోనే ఎండలు అధికంగా ఉండడంతో వచ్చే నెలలో పరిస్థితిని ఊహించుకుని జనం భీతిల్లుతున్నారు. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు గరిష్ఠం 42 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. దీంతో ప్రధాన రహదారులు, వీధులన్నీ బోసిపోయి కర్ఫ్యూను తలపిస్తున్నాయి. ఉపాధిహామీ, ఇతరత్రా పనులకు వెళ్లే కూలీలు ఎండ వేడిమికి తాళలేక ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర ఎండలకు తోడు వేడిగాలులు వీస్తుండడంతో జనం ఆందోళన చెందుతున్నారు. రోజురోజుకు అధికమవుతున్న ఉష్ణోగ్రతలతో నిప్పుల కుంపటిని తలపిస్తోంది. మధ్యాహ్నం 11 గంటల తర్వాత జనం బయటకు రావాలంటే బెంబేలెత్తుతున్నారు. సాయంత్రం 6 గంటల వరకు కూడా ఎండతీవ్రత తగ్గకపోవడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల నుంచి జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతూ వస్తున్నాయి. రోడ్లపై చిరువ్యాపారులు సైతం సూర్యుడి ధాటికి బయటకు రావడం లేదు. వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు జనం శీతలపానీయాలు సేవిస్తున్నారు. దీంతో జ్యూస్‌పాయింట్లు కిక్కిరిసి కనిపిస్తున్నాయి. ఘానుడి భగభగలకు జనం ఇంటికే పరిమితమవుతున్నారు. . పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ఏసీలు, కూలర్ల వాడకం పెరిగిపోయింది. కొందరు పాత వాటిని బయటకు తీసి వాడుతుండగా, లేనివారు షాపులకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. తద్వారా జిల్లాల్లో విద్యుత్ వాడకం పెరుగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎండలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. ఇక మధ్యాహ్నం పరిస్థితి ఊహికందడం లేదు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో నెత్తిమాడు పగిలిపోతుందా అన్నట్లుగా ఎండ తీవ్రత ఉంటోంది. సూర్యుడి ప్రతాపానికి తోడు వడగాల్పులు వీస్తుండడంతో ప్రజలు బయట ఎక్కువ సేపు ఉండలేక పోతు న్నారు.

## భవిష్యత్తు గ్యారంటీ...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఏప్రిల్ 18 డోన్ మండల పరిధిలోని వి. బొంతిరాళ్ల గ్రామంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న కోట్ల సుజాతమ్మ కార్యక్రమంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మహిళలకు మహాశక్తి పథకం క్రింద 18 ఏళు నిండిన ఆడబిడ్డకి నెలకు 1500, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది చదువుకుంటు ఉంటే అంతమందికి నెలకు 15000 చొప్పున అలాగే దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్నదాతలకు ప్రతి ఏటా 20000 రూపాయలు ఆర్థిక సాయం బీసీలకు రక్షణ చట్టం ఇంటింటికి మంచి నీటి పథకం ద్వారా ప్రతి ఇంటికి కొళాయి ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు అనంతరం మన టిడిపి ఈ యాప్ నందు డోన్ మండలంలో ప్రథమ స్థానం లో ఉన్న ఈత కాల వేణుగోపాలకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి వచ్చిని టేబుల్ స్టాండ్ సైకిల్ బహుమతిని అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడుశ్రీనివాసులు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, భాస్కర్ నాయుడు, మనోహర్ రెడ్డి, పెద్దయ్య, గ్రామ నాయకులు సత్యనారాయణ శెట్టి, వెంకటరమణ, రామచంద్రుడు, గణమద్దయ్య,పెద్ద నుంకన్న, శివకుమార్ ,తిరుపాలు, శ్రీరాములు,చంద్రయ్య, సోముకార్జున,నుంకప్ప,రాయుడు, దేవళం మాదన్న, అడవి రాముడు,మనోహర్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ నుంచి వైసిపి పార్టీ లోకి



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 18-: పట్టణంలో గురువారం ఎమ్మెల్యే శిల్పా రవి సమక్షంలో జనసేన కేఆర్డినేటర్ కోఆర్డినేటర్ విశ్వనాథ్ వైసీపీలో చేరారు. విశ్వనాథ్ తో పాటు పలువురు జనసేన నాయకులు పారీలో చేరగా, వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే శిల్పారవి మాట్లాడుతూ.. జనసేన నాయకులు ఆత్మగౌరవం కోసం వైసీపీలోకి రావడం అనందంగా ఉందన్నారు. రాష్ట్రమంతా ఇదే పరిస్థితి ఉందని, కూటమి ఫెయిల్ అయ్యిందని అనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు.

## ఈవీఎంల్లో బీజేపీకి ఎక్స్‌ట్రా ఓటు.. మాక్ పోల్ రిపోర్టును ఖండించిన ఈసీ

న్యూఢిల్లీ: కేరళలోని కాసరగడ్‌లో ఇటీవల ఈవీఎంల ద్వారా మాక్ పోలింగ్ నిర్వహించారు. అయితే మాక్ పోలింగ్ నిర్వహించిన సమయంలో బీజేపీ పార్టీకి ఒక్కొక్క ఓటు అదనంగా పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం(ఇఅఎ) ఖండించింది. మాక్ పోలింగ్‌లో ఎక్స్‌ట్రా ఓటు పోలైనట్లు వచ్చిన వార్తలు తప్పు అని సుప్రీంకోర్టుకు ఈసీ చెప్పింది.



ఈవీఎంలు, వీవీప్యాట్ల వెరిఫికేషన్ అంశంపై వేసిన పిటీషన్లపై ఇవాళ సుప్రీంలో విచారణ జరిగింది. మాక్ పోలింగ్‌లో బీజేపీ ఎక్కువ ఓట్లు పోలైనట్లు వచ్చిన నివేదికలు తప్పు అని, జిల్లా కలెక్టర్ నుంచి ఆ వార్తలపై వివరణ తీసుకున్నామని,అవన్నీ తప్పుడు వార్తలు అని, దీనిపై పూర్తి రిపోర్టును కోర్టులో సమర్పించనున్నట్లు సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీశ్ కుమార్ తెలిపారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. కాసర్‌గడ్‌లో మాక్ పోలింగ్ సమయంలో కనీసం నాలుగు ఈవీఎంల్లో.. బీజేపీకి అనుకూలంగా ఓట్లుపడ్డాయని ప్రశాంత్ భూషణ్ పేర్కొన్నారు. కాసర్‌గడ్‌లో సీపీఎం అభ్యర్థిగా ఎంవీ బాలకృష్ణన్, బీజేపీ అభ్యర్థిగా ఎంఎల్ అశ్విని పోటీపడుతున్నారు.

## రాహుల్ గాంధీ అమేథి నుంచి పోటీ చేయాలి : అమిత్ షా

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లక్ష్యంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలోని అమేథి నుంచి రాహుల్ పోటీ చేయాలని కాంగ్రెస్ ఎంపీకి సవాల్ విసిరారు. అమేథి నుంచి రాహుల్ గాంధీ ఎందుకు బరిలోకి దిగలేదో ఓటర్లకు, మీడియాకు అర్థమైందని అన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అమిత్ షా ఓ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంలు లేకుంటే బీజేపీ 180 స్థానాలకు మించి గెలవదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ చేసిన ఆరోపణలను అమిత్ షా తోసిపుచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఓటమి పాలైన ప్రతిసారీ ఈవీఎంలను నిందించడం పనిగా పెట్టుకుందని అమిత్ షా ఆరోపించారు. ఇవే ఈవీఎంలతో నే కాంగ్రెస్ తెలంగాణ, చత్తీస్‌ఘఢ్, రాజస్థాన్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిందని, వారు ఎన్నికల్లో ఓడిపోతే మాత్రం ఈవీఎంలను నిందిస్తారని అన్నారు. సందేశ్‌ఖాలి ఘటనతో టీఎంసీ హయాంలో మహిళలకు భద్రత లేదని తేటతెల్లమైందని మమతా బెనర్జీ సర్కార్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు.

# ప్రత్యక్ష రాజకీయాల్లోకి నారా భువనేశ్వరి

విజయవాడ, ఏప్రిల్ 18 నారా భువనేశ్వరి అంటే.. ఎన్టీఆర్ కుమార్తె కంటే చంద్రబాబునాయుడు సతీమణిగానే ఎక్కువ పరిచయం. దశాబ్దాల పాటు అందరికీ తెలిసినప్పటికీ ఆమె బహిరంగంగా మాట్లాడింది చాలా తక్కువ. చంద్రబాబు రాజకీయాల్లో ఉంటే... భువనేశ్వరి హెరిటేజ్ కంపెనీని వృద్ధిలోకి తీసుకు వచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ బాధ్యతలు చూసుకున్నారు. అంతే కానీ ఎప్పుడూ రాజకీయాల జోలికి రాలేదు. కానీ చంద్రబాబునాయుడ్ని స్కిల్ కేసులో అరెస్ట్ చేసిన తర్వాత ఆమె తెర ముందుకు వచ్చారు. చంద్రబాబు అరెస్టు కారణంగా మనస్థాపానికి గురైన మరణించిన కుటుంబాలను పరామర్శించి .. ఆర్థిక సాయం చేసేందుకు రాష్ట్ర వ్యాప్త టూర్ నిర్వహించారు. నిజం గెలవాలి పేరుతో నిర్వహించిన యాత్ర ఆమెలో రాజకీయ కోణాన్ని ఆవిష్కరించింది. ఎన్టీఆర్ కుమార్తె , చంద్రబాబునాయుడు సతీమణి అయినప్పటికీ రాజకీయాల జోలికి ఎప్పుడూ రాలేదు. కనీసం పార్టీ కోసం ప్రచారం కూడా ఎప్పుడూ చేయలేదు. చివరికి చంద్రబాబు ప్రాతినిధ్యం వహించే కుప్పం నియోజకవర్ంగలోనూ ఆమె పర్యటించి రాజకీయం చేసిన సందర్భాలు తక్కువే. పూర్తిగా వ్యాపార వ్యవహారాలకే పరిమితమయ్యారు. భవిష్యత్ లో కూడా ఆమె రాజకీయాల్లోకి వస్తారని ఎవరూ అనుకోలేదు. నారా లోకేష్ ఎదురు దెబ్బలు తిన్నప్పటికీ.. తనను తాను ప్రూవ్ చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇక భువనేశ్వరి రాజకీయాల్లోకి రాననుకున్నారు. కానీ చంద్రబాబు అరెస్ట్ ఒక్క సారిగా రాజకీయ పరిణామాల్ని మార్చేసింది. ఆమె ప్రజల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడే నిజం గెలవాలి యాత్రను ప్రారంభించారు. మొదట చిత్తూరు జిల్లాలో తర్వాత ఉత్తరాంధ్రలో



పర్యటించారు. ఉత్తరాంధ్రలో పర్యటన ప్రారంభించినప్పుడే చంద్రబాబునాయుడుకు బెయిల్ రావడంతో యాత్ర తాత్కలికంగా నిలిపివేశారు. కాస్త విరామం తర్వాత అన్ని జిల్లాలు పర్యటించారు. ఆమె చేసింది రాజకీయ పర్యటనలు కాదు..కానీ అక్కడి ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగాలు సంపూర్ణ అవగాహనతో .. స్పష్టతతో ఉండటం అందర్నీ ఆశ్చర్యపరిచింది. రాజకీయాలపై ఇంత అవగాహన ఉండి .. ఎన్టీఆర్ కుమార్తెగా ఉండి.. ప్రత్యక్ష రాజకీయాల్లో జోక్యం చేసుకోకపోవడం ఏమిటని అనుకున్నారు. ఇంట్లో అందరూ రాజకీయాలు చేయడం ఎందుకని ఆమె రాజకీయాల జోలికి రాలేదమో కానీ.. ఇప్పుడు నారా బ్రహ్మణి హెరిటేజ్ బాధ్యతల్ని పూర్తి స్థాయిలో తీసుకున్నారు. ఆ సంస్థను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారు. ఇప్పుడు భువనేశ్వరి కూడా కాస్త తీరికగా ఉన్నారు. ఇలాంటి సమయంలో చంద్రబాబు అరెస్టు రాజకీయంగా తన ప్రభావాన్ని చూపించాడనికి ఉపయోగపడింది. రాష్ట్ర వ్యాప్త పర్యటన తర్వాత నారా భువనేశ్వరి కూడా ప్రత్యేకమైన ఇమేజ్ తెచ్చుకున్నారు. నిజం గెలవాలి యాత్రతో వచ్చిన కాన్ఫిడెన్స్ తో .. మరో యాత్ర చేసేందుకు నారా భువనేశ్వరి సిద్ధమవుతున్నారు. మహిళల్ని ఆకట్టుకునే అవకాశాలు ఉండటంతో తెలుదేశం పార్టీ నాయకత్వం కూడా నారా భువనేశ్వరిని ఎన్నికల ప్రచారం దిశగా ప్రోత్సహిస్తున్నారు. త్వరలో చంద్రబాబు, లోకేష్‌లతో పాటు నారా భువనేశ్వరి కూడా రాజకీయ ప్రచార

సభల్లో ప్రత్యేకంగా పాల్గొనే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీకి ఇలా ప్రచారం చేసే నేతలు ఎక్కువగా ఉన్నట్లు అవుతుంది. క్రౌడ్ పుల్లర్స్ గా ఇప్పటికే చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ వంటి వారు ఉన్నారు. ఇప్పుడు భువనేశ్వరి కూడా వస్తే మహిళా కోటాలో మహిళా ఓటర్లను ఆకట్టుకునే అవకాశం కూడా ఉంటుంది. నేరుగా ఎన్టీఆర్ కుమార్తె లేదా చంద్రబాబునాయుడు సతీమణి హోదాలో రాజకీయాల్లోకి వస్తే అంత ఇంపాక్ట్ ఉండదు. ప్రజల్లో తనదైన ముద్ర వేసిన తర్వాత రాజకీయ ఆరంగేట్రం చేస్తే.. ఆ ఎఫెక్ట్ బాగా ఉంటుంది. ఇప్పటికిప్పుడు రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేకపోయినా.. భవిష్యత్ లో ఎప్పుడు ఎలాంటి అవసరం వస్తుందో చెప్పలేం. భువనేశ్వరికి కూడా రాజకీయంగా ప్రజల్ని ఆకట్టుకునే ప్రసంగ శైలి.. ఉందని స్పష్టమైన తర్వాత ఆమె సేవల్ని టీడీపీ వినియోగించుకోకుండా ఉండదు. ప్రజాప్రతినిధిగా ఎన్టీఆర్ బిడ్డగా ప్రజల మన్ననల్ని ఆమె పొందుతారని టీడీపీ నేతలు కూడా భావిస్తున్నారు. భువనేశ్వరి సోదరి పురందేశ్వరి ఇప్పుడు ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా కీలకమైన స్థానంలో ఉన్నారు. ప్రతిభావంతురాలైన రాజకీయ నాయకురాలిగా పేరు తెచ్చుకున్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహించి సమస్యల పరిష్కరిస్తా- విజయసాయిరెడ్డి

నెల్లూరు ,నెల్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి నెల్లూరు నగరంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ ఫ్యాను గుర్తుకు ఓటెయ్యాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గంలో ప్రజా దర్బారు నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. నెల్లూరు నగర ట్రాఫిక్ ను నియంత్రించేందుకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. సంక్షేమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలా ముందుకు సాగుతుందో అభివృద్ధిలో మరొక అడుగు ముందుకేస్తామన్నారు. అసెంబ్లీ అభ్యర్థిగా ఖలీల్ అహ్మద్ కు ఎంపీ అభ్యర్థిగా తనకు ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# సర్వే ల్లో కూటమికే...

విజయవాడ, ఏప్రిల్ 18 ఎన్నికలకు ముందు సర్వేలు రావడం సహజం. పేరున్న సంస్థలతో పాటు కొన్ని ప్రయివేటు సంస్థలు కూడా సర్వేలు చేస్తుంటాయి. ప్రజల మూడ్ తెలుసుకోవడంతో పాటు ఆ నియోజకవర్గంలో ఓటర్లలో ఎక్కువ మంది ఎటువైపు మొగ్గు చూపుతారో ఒక అంచనాకు వస్తారు? ఏపీ ఎన్నికలను తీసుకుంటే ఏ సర్వే సంస్థ ఐదు కోట్ల మంది ఓటర్ల అభిప్రాయాలను సేకరించదు. అది ఎంత మాత్రం సాధ్యం కాదు కూడా. అందుకే ప్రతి సర్వే సంస్థ శాంపిల్ సర్వేలను మాత్రమే నిర్వహిస్తాయి. అంటే నియోజకవర్గానికి వందో.. వెయ్యో.. ఇలా.. ముందుగా నిర్ణయించుకుని ఆ ప్రాంతాలలో సర్వే చేయడం సర్వే సంస్థలు చేస్తుంటాయి. ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని... అలాగే ప్రతి గ్రామంలో సర్వే చేయడం అనేదికూడా ఏ సంస్థకు సాధ్యం కాదు. కొన్ని నియోజకవర్గాల్లో ఎంచుకున్న గ్రామాలకే సర్వే సంస్థ ప్రతినిధులు వెళ్లి సర్వేలు చేస్తుంటాయి. ఇటీవల కాలంలో ఫోన్ల ద్వారా కూడా సర్వే సంస్థలు ప్రజల మూడ్ ను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే ఈసర్వే ఫలితాలు పెద్దగా వాస్తవ ఫలితాలకు దగ్గరగా ఉండే అవకాశం లేదు. ఎందుకంటే మెజారిటీ ప్రజాభిప్రాయాన్ని ఏ సంస్థ సేకరించలేదన్నది అందరికీ తెలిసిందే. కేవలం ప్రజల మూడ్ ను మాత్రమే పరిగణనలోకి తీసుకుని గతంలో వచ్చిన ఓట్లు.. ఈసారి వివిధ కారణాలతో పెరగనున్న ఓట్లు.. లేకుంటే తగ్గనున్న ఓట్లు అంటూ లెక్కలు వేసి సర్వే ఫలితాలు వెల్లడిస్తాయి.సార్వత్రిక ఎన్నికల ఫీవర్ పతాక స్థాయికి చేరుకుంది. పార్లమెంట్ ఎన్నికలతో పాటు ఐదు రాష్ట్రాలకు సంబంధించి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ప్రముఖ మీడియా సంస్థలు, సర్వే ఏజెన్సీలు ప్రజానాడి పడుతున్నాయి. అందులో భాగంగా ఏపీలో మెజారిటీ లోక్సభ స్థానాలు ఏ పార్టీ దక్కించుకుంటుంది? దానినిబట్టి ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి రాబోతుంది? అన్నది సర్వే సంస్థలు తేల్చి చెబుతున్నాయి. ప్రస్తుతం కూటమి వెర్సెస్ వైసీపీ అన్న పరిస్థితి ఉంది. మధ్యలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి సైతం ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తుంది. దీంతో ఏపీలో గట్టి ఫైట్ నెలకొంది. ఈ తరుణంలో సర్వే సంస్థలు ఇస్తున్న ఫలితాలు కూడా ఆసక్తికరంగా ఉన్నాయితాజాగా ఏబీపీ సీ ఓ టర్ సర్వే ఫలితాలను ప్రకటించింది. మొత్తం 25 లోక్ సభ స్థానాలకు గాను ఏపీలో ఎన్డీఏ కూటమి 20 స్థానాలను కైవసం చేసుకుంటుందని సర్వేలో తేలింది. వైసిపి ఐదు స్థానాలకి పరిమితం కానుందని సర్వేలో తేలింది. ఎన్డీఏ కూటమికి 47% ఓట్లు, వైసీపీకి 40 శాతం ఓట్లు, కాంగ్రెస్కు రెండు శాతం ఓట్లు, ఇతరులకు 11 శాతం ఓట్లు వస్తాయని తేలింది. అయితే ఈ ఒక్క సర్వే కాదు.. దాదాపు 10 సర్వే సంస్థలు కూడా ఏపీలో కూటమి ప్రభుత్వమే వస్తుందని తేల్చి చెప్పాయి.ఇండియా టుడే సర్వేలో కూటమికి 17 సీట్లు, వైసీపీకి ఎనిమిది సీట్లు వస్తాయని తేలింది. సీఎన్ఎన్ న్యూస్ సర్వేలో కూటమికి 18 సీట్లు, వైసిపికి ఏడు సీట్లు, ఇండియా టీవీ సర్వేలో కూటమికి 17, వైసీపీకి ఎనిమిది సీట్లు దక్కుతాయని తేలింది. న్యూస్ ఎక్స్ సర్వేలో కూటమికి 18, వైసిపికి ఏడు, జన్మత్ పోల్స్ సర్వేలో కూటమికి 17 , వైసీపీకి 18, స్కూల్ ఆఫ్ పాలిటెక్ సర్వేలో కూటమికి 23, వైసీపీకి రెండు, పీపుల్స్ సర్వేలో కూటమికి 23, వైసిపికి రెండు, పయనీర్ పోల్ సర్వేలో కూటమికి 18, వైసిపికి ఏడు, ఇండియా న్యూస్ సర్వేలో కూటమికి 18, వైసిపికి ఏడు, జీ న్యూస్ సర్వేలో కూటమికి 17, వైసీపీకి ఎనిమిది లోక్సభ స్థానాలు దాక్కపోతున్నాయని తేలింది. అంటే దాదాపు 11 సర్వేలు కూటమిదే విజయం అని తేల్చి చెప్పడం విశేషం.

# తోట త్రిమూర్తులు మార్పు తప్పదా

కాకినాడ, ఏప్రిల్ 18 సరిగ్గా నామినేషన్ల ఘట్టం ప్రారంభమయ్యే సమయానికి వైసీపీకి అనేక సమస్యలు చుట్టు ముడుతున్నాయి. అందులో ఒకటి మండపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అంశం. దళితుల శిరోముండనం కేసులో వైసీపీ ఎమ్మెల్సీ, మండపేట అభ్యర్థి తోట త్రిమూర్తులను దోషిగా న్యాయస్థానం తేల్చింది. శిక్ష కూడా విధించింది. అయితే ఆయన జైలుకు వెళ్లకుండా తాత్కలికంగా బెయిల్ లభించింది. శిక్షపై స్టే మాత్రం లభించలేదు. హైకోర్టులో అప్పీల్ చేసుకోవాల్సి ఉంది. సున్నితమైన దళితుల శిరోముండనం కేసులో శిక్ష పడటంతో ఆయనను అభ్యర్థిగా కొనసాగించాలా వద్ద అన్న అంశంపై వైసీపీ అధినేత చర్చిస్తున్నారు.తోట త్రిమూర్తులు అభ్యర్థిత్వాన్ని మార్చి అక్కడ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ ను నిలబెడితే ఎలా ఉంటుందని పరిశీలిస్తు న్నారు. గత ఎన్నికల్లో సుభాష్ చంద్రబోస్ పోటీ చేశారు. ఒక వేళ తోట త్రిమూర్తుల్ని కంటిన్యూ చేయిస్తే దళిత ఓట్లపై ఎఫెక్ట్ పడుతుందని భావిస్తు న్నారట. ఈ వ్యవహారంపై టీడీపీ నుంచి విమర్శలు తీవ్రమయ్యాయి. తోటను పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు కొన్ని దళిత సంఘాలు కూడా ఆగ్రహంతో ఉన్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తరపున షర్మిలదళితుల ఓట్లనే టార్గెట్ చేశారు. వైసీపీకి చెందిన పలువురు దళిత నేతల్ని పార్టీలో చేర్చుకుని టిక్కెట్లు ఇచ్చారు.వైఎస్ఆర్‌సీపికి దళితులు ప్రధాన మద్దతుదారులుగా ఉన్నారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన అనేక పరిణామాలు దళితుల్ని దూరం చేశాయన్న అభిప్రాయం ఉంది. ఈ క్రమంలో శిరోముండనం కేసులో దోషి తేలిన వ్యక్తినీ సమర్థిస్తూ టిక్కెట్ ఇస్తే మొద టికే మోసం వస్తుందని ఆ పార్టీలో చర్చ జరుగుతోంది. ఇప్పటికే దళితుడైన తన మాజీ డ్రైవర్ ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకు వైసీపీలో ప్రాధాన్యం లభిస్తోంది. సస్పెండ్ చేసినట్లుగా ప్రకటన చేశారు కానీ.. ఆయన పార్టీ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. రంపచోడవరం, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో గెలుపు బాధ్యతలు తీసుకున్నారు. ఆయనకు ప్రాధాన్యంపై ఇప్పటికే దళితుల్లో అసంతృప్తి ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో తోట త్రిమూర్తుల్ని కూడా ప్రోత్సహిస్తే ఇంకా ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉని చెబుతున్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి ఒక సారి టిక్కెట్ ప్రకటించిన తర్వాత వెనక్కి తగ్గరని.. అభ్యర్థి మార్చరని.. తోట త్రిమూర్తులు వర్గం నమ్మకంతో ఉంది. తామే పోటీ చేస్తున్నామని త్రిమూర్తులు కుమారుడు సోషల్ మీడియాలో ప్రకటించారు.

# తాడిపత్రి నీదా... నాదా...

అనంతపురం, ఏప్రిల్ 18, త ఎన్నికల్లో తాడిపత్రి నియోజకవర్గంలో సంచలనం నమోదయింది. దశాబ్దాలుగా ఏలిన జేసీ కుటుంబానికి కంచుకోటను కేతిరెడ్డి పెద్దారెడ్డి బద్దలు కొట్టగలిగారు. అప్పట్లో జగన్ వేవ్ తో అందరూ ఓటమిపాలయినట్లుగానే తాము ఓడిపోయామని జేసీ బ్రదర్స్ సర్ది చెప్పుకున్నారు. ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికల్లో జేసీ ప్రభాకర్ రెడ్డి గెలిచి ఇక్కడ పట్టు తమకు సడలలేదని నిరూపించారు. అందుకే ఈసారి తాడిపత్రి నియోజకవర్గంలో ఎన్నిక మాత్రం మామూలుగా లేదు. మొన్నటి వరకూ పెద్దారెడ్డి అసలు సరిపోడని భావించిన ప్రజలు గెలిపించారు. రెండోసారి ఆయనకు ఛాన్స్ ఇస్తారా? లేక జేసీ అస్మిత్ రెడ్డిని ఆశీర్వదిస్తారా? అన్నది మాత్రం పెద్ద ప్రశ్నగానే ఉంది. రాయలసీమలో వైసీపీ బలంగా ఉంది. అందులో ఏమాత్రం సందేహం లేదు. అదే సమయంలో జేసీ కుటుంబానికి కూడా పట్టున్న తాడిపత్రిలో మాత్రం గెలుపోటములను అంచనా వేయలేని పరిస్థితి. 2019 ఎన్నికలకు ముందు వరకూ అది జేసీ బ్రదర్స్ అడ్డా. కానీ ఆ పేరును పెద్దారెడ్డి చెరిపేశారు. జేసీ సోదరులకు ఇక్కడ ఏమీ లేదని నిరూపించారు. ఐదేళ్లలో తనను తాను నాయకుడిగా నిరూపించుకునే ప్రయత్నం చేశాడు పెద్దారెడ్డి. నియోజకవర్గాన్ని వదలకుండా.. అక్కడే అంటిపెట్టుకుని ఉన్న పెద్దారెడ్డి తనను మరొకసారి ఆశీర్వదించాలని కోరుతున్నారు. సంక్షేమ పథకాలు అందరికీ అందాలంటే తనను గెలిపించాలని ఆయన ఇంటింటికీ తిరుగుతున్నారు. మరోవైపు గత ఎన్నికల్లో ఓటమి బాధతో కసితో ఉన్న జేసీ ఫ్యామిలీ ఈసారి కూడా జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడైన అస్మిత్ రెడ్డిని బరిలోకి దించింది. గత ఎన్నికల్లో ఓటమి పాలయిన సానుభూతితో పాటు జేసీ బ్రదర్స్ కుటుంబానికి ఉన్న పట్టు కూడా తన గెలుపునకు ఉపయోగపడుతుందని అస్మిత్ రెడ్డి భావిస్తున్నారు. పెద్దారెడ్డితో పోలిస్తే తాను యువకుడిని కావడంతో తాను గెలిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పుకుంటూ ఇల్లిల్లూ తిరుగుతున్నారు. జేసీ కుటుంబానికి ఈ ఎన్నికల్లో ఒకే సీటు రావడం... అదీ తాడిపత్రి కావడంతో అందరూ తాడిపత్రిపైనే ఫోకస్ పెట్టారు. తలా ఒక దిక్కుకు వెళ్లి ప్రచారాన్ని చేస్తున్నారు. ఇక ఆర్థికంగా కూడా ఇటు వైసీపీ, అటు టీడీపీ నేతలు బలమైన వారు కావడంతో డబ్బులు తాడిపత్రి నియోజకవర్గంలో బాగానే ఖర్చవుతున్నాయంటున్నారు. జేసీకుటుంబం ఈసారి అస్మిత్ రెడ్డి గెలుపును ప్రెస్టీజియస్ గా తీసుకోగా, పెద్దారెడ్డి తనను ఖచ్చితంగా ప్రజలు దగ్గరకు తీసుకుంటారన్న గట్టి నమ్మకంతో ఉన్నారు. ఇద్దరూ ఆర్థికంగా, సామాజికంగా బలమైన వారే. బలం, బలగం కూడా ఇద్దరికీ సమానంగానే ఉంది.

# పక్కా ప్లాన్ తో టీడీపీ

విజయవాడ, ఏప్రిల్ 18 ,"ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలి.. గత ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉంటేనే పార్టీ పరిస్థితి చాలా దారుణంగా మారింది. కీలకమైన నేతలు కండువాలు మార్చారు. అధికార పార్టీ నుంచి ఒత్తిళ్లు పెరిగిపోయాయి. ఈ క్రమంలో కేడర్ ను కాపాడుకోవాలంటే.. అధికారంలోకి రావాల్సిందే. లేకుంటే పార్టీ పరిస్థితి అగమ్య గోచరమవుతుంది." గత ఏడాది ఇదే సమయానికి హైదరాబాదులోని ఎన్టీఆర్ భవన్లో టిడిపి నాయకులు నిర్వహించిన సమీక్షలో వ్యక్తం చేసిన అభిప్రాయం. పార్టీని సామాజిక మాధ్యమాలలో విస్తృతం చేయాలని అప్పట్లో నిర్ణయించారు. దానికి తగ్గట్టుగానే తెలుగుదేశం పార్టీ డిజిటల్ విభాగాలను ఈ ఎన్నికల వరకు బలోపేతం చేసినట్టు ఆ పార్టీ నాయకులు అంటున్నారు. ఎన్నికల్లో అధికార వైసిపికి అనుకూలంగా ఐప్యాక్ పనిచేస్తుండగా.. టిడిపికి రాబిన్ సింగ్ సేవలు అందిస్తున్నారు. అతడి సేవలు మాత్రమే కాకుండా తెలుగుదేశం పార్టీ, ఇతర అనుబంధ సంఘాల నాయకులు వారి దిశలో వారు పనిచేస్తున్నారు.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రత్యేకంగా డిజిటల్ డ్రైవ్ నిర్వహిస్తోంది.. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా 1.5 లక్షల వాట్సప్ గ్రూప్ లు క్రియేట్ చేసింది. దానికి తగ్గట్టుగానే మీమ్స్ పేజీలు రూపొందించింది. నాలుగు టిడిపి అనుకూల చానల్స్ లో ప్రసారమయ్యే వార్తల కంటెంట్ కూడా ఈ వాట్సాప్ గ్రూప్ లలో సర్క్యులేట్ చేస్తోంది. మీమ్స్ గ్రూపులలోనూ అకౌంటెంట్ వాడుకుంటున్నది. ఓ టెక్నికల్ ఎక్స్పర్ట్ చెప్పిన దాని ప్రకారం తెలుగుదేశం పార్టీకి 1,48,313 క్రియాశీల వాట్సాప్ గ్రూపులు ఉన్నాయి. ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్, ఇన్ స్టా గ్రామ్ గ్రూపులు ఇందుకు అదనం. సుమారు 500 పేజీలు టిడిపి కోసం పనిచేస్తున్నాయి. ఇక "మన టిడిపి" యాప్ లో ఏకంగా 2.5 లక్షల మంది యూజర్లు ఉన్నారు. పార్టీ చేసిన సూచనల ప్రకారం ఇందులో కంటెంట్ రూపొందిస్తారు. టిడిపిని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలంటే ఎలాంటి పనులు చేయాలో నిర్దేశిస్తారు. దాని ప్రకారం ఇక్కడ కంటెంట్.. ఇతర వీడియోలు.. మీమ్స్ తయారవుతాయి. వైసీపీకి వ్యతిరేకంగా, చంద్రబాబు, లోకేష్ కు అనుకూలంగా ఇక్కడ కంటెంట్ రూపొందిస్తారు. పాత్రికేయులు, ప్రభావశీల వ్యక్తులు ఇందులో పనిచేస్తుంటారు. ఇక మీమ్స్, ట్రోల్స్ ను రూపొందించే బృందం వేరే ఉంటుంది. ప్రస్తుతం ఎన్నికల వాతావరణం నెలకొన్న నేపథ్యంలో కథనాలను జోరుగా రూపొందిస్తున్నారు. వైసీపీకి సంబంధించిన అవకతవకలను, ప్రభుత్వ విధానాలను భూతద్దంలో చూపించి మరి ప్రజల ముందు మరో కోణాన్ని ప్రదర్శిస్తున్నారు."ఐ టీడీపీ" విభాగంలో డిజిటల్ వలంటీర్లు ఉంటారు. వీరు అప్లికేషన్ టీం గా ఏర్పడి వలంటీర్లను నియమించుకున్నారు. వారు పార్టీ అభివృద్ధి కోసం ఒక క్యాలెండర్ నియమించుకొని దానికి తగ్గట్టుగా పనిచేస్తుంటారు. ఇందులో కీలకంగా పనిచేసిన వారికి ప్రత్యేక ప్రశంసలు లభిస్తాయి. అలా ప్రశంసలు అందుకున్న వారికి చంద్రబాబు, లోకేష్ నుంచి అభినందనలు దక్కుతాయి. పార్టీ పదవుల్లో సముచిత ప్రాధాన్యం లభిస్తుంది. ఇక "ఐ టిడిపి" విభాగం జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి చేపట్టిన వ్యతిరేక కార్యక్రమాలు ఇటీవల విజయవంతమయ్యాయని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అంతేకాదు "ఐ టిడిపి" విభాగం చేస్తున్న డిజిటల్ డ్రైవ్ లో జగన్ వ్యతిరేక ప్రచారం మాత్రమే కాకుండా.. 2014 నుంచి 2019 వరకు టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన పథకాలు.. అభివృద్ధిపై కూడా పాజిటివ్ కథనాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇటీవల ఏపీలో పింఛన్ల పంపిణీ నిలిచిపోయిన నేపథ్యంలో.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐటీడీపీ కొన్ని వందల కొద్ది కథనాలను ప్రసారం చేసింది. వందల కొద్ది వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఇక అనుబంధ గ్రూపుల్లో ట్రోల్స్, మీమ్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. జగన్మోహన్ రెడ్డి కి ఐ ప్యాక్ పనిచేస్తున్న నేపథ్యంలో.. టిడిపికి "ఐ టిడిపి"విశేషమైన సేవలు అందిస్తోంది. అయితే ఇవన్నీ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొస్తాయా? లేదా? అనే ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభిస్తుంది.

# టెంపుల్ సిటీలో... ఆరని మంటలు

తిరుపతి, ఏప్రిల్ 18, ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. అన్ని పార్టీలు అభ్యర్థులను ఎంపిక చేసి ప్రచారంలో దూసుకుపోతున్నాయి. తిరుపతిలో మూడు పార్టీల్లో మనుషులు కలిసినా మనసులు కలవని పరిస్థితి నెలకొంది. అధినేతలు ఆదేశించినా నేతల మధ్య దూరం తగ్గకపోవడంతో ప్రచారం ప్రారంభం కాని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికీ ఆత్మీయ సమావేశాలకే కూటమి పరిమితం అయ్యింది.తిరుపతిలో కూటమి రాజకీయం కాక రేపుతోంది. పొత్తుల పంచాయితీ ఇంకా కొనసాగుతూనే ఉంది. తిరుపతి అసెంబ్లీ, పార్లమెంట్ రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు సైకిల్ పార్టీకి అవకాశం దక్కకపోవడం ఇబ్బందిగా మారింది. పార్టీ ఆవిర్భావం నుంచి తిరుపతి సెంటిమెంట్‌గా భావిస్తున్న తెలుగుదేశం పార్టీకి ఈ ఎన్నికల్లో సింబల్ లేకపోయింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనే తొలిసారి టీడీపీ గుర్తు ఈవీఎంల్లో కరువైంది.తిరుపతి అసెంబ్లీ పొత్తులో భాగంగా జనసేనకు, తిరుపతి పార్లమెంట్ టికెట్ బీజేపీకి కేటాయించడంతో టీడీపీ స్థానిక నాయకత్వం డీలాపడింది. కూటమి అభ్యర్థిగా తిరుపతి అసెంబ్లీకి జనసేన నుంచి ఆరణి శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా బీజేపీ నుంచి వరప్రసాద్ పోటీ చేస్తుండటంతో టీడీపీ స్థానిక నేతల నుంచి సహాయ నిరాకరణ ఎదురవుతోంది. దీంతో మూడు పార్టీల జెండాలతో ప్రచారం ప్రారంభం కాలేకపోతోంది. ఒకవైపు వైసీపీ దూకుడుగానే ప్రచారం చేస్తుండగా కూటమి అభ్యర్థులు మాత్రం ఇంకా ఆత్మీయ సమావేశాలు అలకలు తీర్చే పనిలోనే ఉన్న పరిస్థితి నెలకొంది. ప్రచారానికి దూరంగానే ఉన్న జనసేన, బీజేపీ అభ్యర్థులు టీడీపీతో పాటు సొంత పార్టీలోని అసమ్మతి నేతల్ని దారికి తెచ్చుకోలేక పోతున్నారు. వైసీపీ అభ్యర్థులు చేస్తున్న దూకుడు ప్రచారానికి కళ్లెం వేయలేకపోతున్నారు.

# నేటి నుండి కర్నూలు జిల్లాలో వైయస్ షర్మిలా రెడ్డి ఏపీ న్యాయ యాత్ర..


- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే బాబురావు..




కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 విభారె న్యూస్..ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా చేపట్టిన ఏపీ న్యాయ యాత్రను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి ఏపీ న్యాయ యాత్రలో భాగంగా అనంతపురం జిల్లా ఉరవకొండ నుండి కర్నూలు జిల్లాలోనికి ప్రవేశించునని కర్నూలు జిల్లాలో ఈనెల 18వ తేదీ రాత్రి ఆలూరులో బస చేస్తారని, మరుసటి రోజు 19వ తేదీ ఉదయం 10 గంటలకు ఆలూరులో కార్నర్ మీటింగ్ ఉంటుందని అనంతరం ఆదోనిలో సాయంత్రం 4 గంటలకు కార్నర్ మీటింగ్ ఉంటుందని, అనంతరం ఎమ్మిగనూరులో సాయంత్రం 6 గంటలకు కార్నర్ మీటింగ్ ఉంటుందని, అనంతరం కడపకు బయలుదేరి వెళుతుందని 20వ తేదీ ఉదయం షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కడపలో నామినేషన్ వేసి అదే రోజు (20వ తేదీ శనివారం) సాయంత్రం 6 గంటలకు కోడుమూరులో కోట్ల సర్కిల్ లో కార్నర్ మీటింగ్ ఉంటుందని అనంతరం కర్నూలులో రాత్రి బస చేస్తారని 21-04-2024 ఆదివారం ఉదయం10 గం"లకు యాత్ర ప్రారంభమై బళ్లారి చౌరస్త, కొత్త బస్టాండ్, శ్రీ రామ టాకీస్, ఐదు రోడ్ల సర్కిల్, వైఎస్ఆర్ సర్కిల్, గౌసియా హాస్పిటల్, కొండారెడ్డి బురుజు, పాత బస్టాండ్, కింగ్ మార్కెట్, గడియారం హాస్పిటల్, చౌకులో మీటింగ్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, జమ్మి చెట్టు,జోహారాపురం, వెంకాయపల్లి, గార్గేయపురం మీదుగా నంద్యాల జిల్లా లోనికి యాత్ర ప్రవేశించును. షర్మిలమ్మ తో పాటు డిసిసి అధ్యక్షులు బాబురావు, కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్, కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పీజీ రాం పుల్లయ్య యాదవ్, అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, నియోజకవర్గాల కాంగ్రెస్ ఇన్చార్జీలు, ఈ యాత్రలో వెంట ఉంటారని, కనుక కర్నూలు జిల్లా ప్రజలు, పిసిసి సభ్యులు, డిసిసి కార్యవర్గ సభ్యులు, పార్టీ అనుబంధ సంస్థల జిల్లా మహిళా కాంగ్రెస్, ఐ ఎన్ టి యు సి, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ, సేవాదళ్, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ సెల్, కిసాన్ సెల్, డాక్టర్ సెల్, లేబర్ సెల్, సాంస్కృతిక విభాగాల అధ్యక్షులు, సభ్యులు, మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు పార్టీ శ్రేయోభిలాషులు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని బాబురావు కోరడ మైనది.

## నామినేషన్ల ప్రక్రియ ప్రారభం

--- జిల్లా కలెక్టర్ డా.కె .శ్రీనివాసులు



- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 18- :- సార్వత్రిక ఎన్నికల 2024 సంబంధించి గురువారం నామినేషన్ల ప్రక్రియ ప్రారభం అయిందని జిల్లా కలెక్టర్, నంద్యాల పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి డా .కె. శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొదటి రోజు పార్లమెంట్ నియోజకవర్గానికి ఇద్దరు, అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏడు మంది అభ్యర్థులు తమ



నామినేషన్ల పత్రాలను సంబంధించిన రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు.

## నామినేషన్ దాఖలు చేసిన బుడ్డా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 18-శ్రీశైలం నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థిగా బుడ్డా రాజశేఖర్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన నామినేషన్ పత్రాలు అందజేశారు. అంతకు ముందు బుడ్డా రాజశేఖర్ రెడ్డి కుటుంబ సమేతంగా పలు దేవాలయాలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుడ్డా రాజశేఖర్ రెడ్డి నామినేషన్ సదర్భంగా ఆత్మకూరు పట్టణంలో భారి ర్యాలి నిర్వహించారు. నియోజక వర్గం చుట్టు పక్కల నుంచి వచ్చిన వచ్చిన టిడిపి నేతలు, కార్యకర్తలతో ఆత్మకూరు పట్టణం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో మహానంది మండలం . బండిఆత్మకూరు మండలం. వెలుగోడు మండలం. శ్రీశైలం మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అధికారంలోకి రాగానే సమస్యలన్నీ పరిష్కరిస్తాం---భైరెడ్డి శబరి

నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 18-జిల్లాలో నగటు జీవి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తా నని తెదేపా నంద్యాల పార్ల మెంట్ అభ్యర్థి భైరెడ్డి శబరి అన్నారు. ఈ సందర్భంగా భైరెడ్డి శబరి మాట్లాడుతూ.. తెదేపా బలోపేతంతో పాటు ప్రజల సమ స్యల పరిష్కారం కోసం ముందుంటానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు దగ్గరగా ఉంటూ,సమస్య వచ్చినా అండగా ఉంటానని పేర్కొన్నారు. భవవ నిర్మాణ కార్మికులతో పాటు రవాణా రంగ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. తప్ప కుండా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు .

## నేను వైసీపీ పార్టీ లోనే ఉన్న

---బిందెల సుదర్శనం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 18- నంద్యాల పట్టణం లో గురువారం ఓ ప్రకటనలో బిందెల సుదర్శనం మాట్లాడుతూ బుధవారం రోజున సోషల్ మీడియా లో నేను టీడీపీ లో చేరుతున్నట్లు కొన్ని ఫోటోలు



వచ్చాయని కానీ వాస్తవానికి టీడీపీ మాజీ మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ నన్ను మరియదక పూర్వకంగా మా ఇంటికి వచ్చి కలవడం జరిగింది ,మాకు మద్దతు తెలపమని అడిగారు ,కాని వేము శిల్పా కుటుంబం తో వున్నాము..ఉంటాము అని విన్నవించామని తెలిపారు . కావున పార్టీ మారుతున్నట్టు వచ్చి తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని అన్నారు. మేము వైసీపీ పార్టీలోనే ఉన్నామని తెలిపారు.నంద్యాల లో మల్లి వైసీపీ జెండా ఎగరేస్తామని అన్నారు.

## 30వ వార్డులో ఉత్సాహంగా వైఎస్సార్సీపీ ఎన్నికల ప్రచారం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 18-సంద్యాల పట్టణం 30వ వార్డులో వార్డు కౌన్సిలర్ పోలూరు లక్ష్మి దేవి రామచంద్రుడు, ఆద్వర్యంలో ఎమ్మెల్యే సతీమణి నాగిని రవి సింగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి విజయానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో



రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుపై తమ ఓటువేయాలని కోరారు. ప్రచారంలో పూలమాలలు, హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన 5 సంవత్సరాలలో 2 సంవత్సరాలు కరోనా కష్టకాలంలో గడచి పోయిందని, కేవలం 3 సంవత్సరాలలో రాష్ట్రాన్ని సీఎం జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధిలో ముందుంచారని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధిని చేసి ప్రజలు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చారని తెలిపారు. జగనన్న బాటలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధిని చేశారని మంచి చేసిన వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రెడ్డి,రామకృష్ణ,రవికుమార్ వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అబ్దుల్ సత్తార్ నామినేషన్....

కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 విభారె న్యూస్.. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుండి అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి భార్గవ తేజ్ కు ఆయన రెండు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు.అత్యంత నిరాడంబరంగా అబ్దుల్ సత్తార్ తన నామినేషన్ను దాఖలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బిజెపికి తొత్తుగా వ్యవహరిస్తున్న వైసిపి, తెలుగుదేశం పార్టీలను కర్నూలు ప్రజలు చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కర్నూలు ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి ,ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తెప్పించి ,నిరుద్యోగులకు, కార్మికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. పేద బడుగు, బలహీన వర్గాలు, రోడ్డు సైడ్ వ్యాపారస్తులకు మునిసిపల్ రుసుమును రద్దు చేస్తానన్నారు. ఆక్రమణకు గురైన వక్ఫ్ భూములను పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు .కర్నూలు ప్రజల కు శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని అబ్దుల్ సత్తార్ చెప్పారు. వైఎస్ఆర్సిపి నాయకులు కేంద్రంలోని బిజెపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎన్ఆర్సి సిఎ ఏ బిల్లులకు మద్దతు ఇస్తూ, వక్ఫ్ బోర్డు రద్దుకు , త్రిపుల్ తలాక్ రద్దు బిల్లు,ముస్లిం వ్యతిరేక చట్టాలన్నిటికీ పార్లమెంటులో బిజెపి ప్రవేశపెట్టిన బిల్లులకు మద్దతు ఇచ్చి ,ముస్లింలకు తీరని ద్రోహం చేసి బిజెపికి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ బిజెపితో పొత్తు పెట్టుకుని ముస్లింలకు ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లను బిజెపి రద్దు చేస్తానన్న పల్లెత్తు మాట మాట్లాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెట్టిన టిడిపి, వైసిపిలు బిజెపితో స్వలాభం కోసం జట్టు కట్టి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ,నిధులు ఇవ్వకుండా అన్యాయం చేసిన బిజెపికి ,దానికి కుడి, ఎడమ భుజాలుగా వ్యవహరిస్తున్న టిడిపి, వైసిపి పార్టీల అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పి ,ఓడించి ,అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కర్నూలు ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. పాతికేళ్లుగా సీనియర్ జర్నలిస్టుగా,విద్యార్థి నాయకుడిగా,ముస్లిం మైనారిటీ నాయకుడిగా ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ప్రజల కోసం అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన తన లాంటి యువతకు ప్రజలందరూ ఒక అవకాశం ఇచ్చి ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని అబ్దుల్ సత్తార్ పిలుపునిచ్చారు.తన గెలుపు కర్నూలు ప్రజలందరికి గెలుపు అవుతుందని అబ్దుల్ సత్తార్ స్పష్టం చేశారు.



## ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన శ్రీమతి బుట్టారేణుక..

-హాజరైన ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, జిల్లా వైసిపి ఎంపి అభ్యర్థి బీవై రామయ్య..



ఎమ్మిగనూరు ఏప్రిల్ 18 విభారె న్యూస్..గురువారం ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్సార్సీపీ పార్టీ అభ్యర్థి బుట్టారేణుకతో పాటు పార్టీ శ్రేణులు అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ జన నీరాజనం పలికారు. గురువారం పట్టణంలోని స్థానిక వైసిపి కార్యాలయం నుంచి వైఎస్సార్ సర్కిల్ మీదుగా వేలాది మంది కార్యకర్తలతో బైక్ ర్యాలీగా ఎమ్మార్వో కార్యాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, కర్నూలు జిల్లా వైసిపి ఎంపి అభ్యర్థి బీవై రామయ్య, వీరశైవ లింగాయత్ అధ్యక్షులు రుద్రగౌడ్, కుర్ణీ కార్పొరేషన్ చైర్మన్ బుట్టా శారదా, మండల కన్వీనర్ బిఆర్. బసిరెడ్డి తో పాటు ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు ఎన్డీయే ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా బివి జయనాగేశ్వరరెడ్డి నామినేషన్ దాఖలు..

- భారీగా పాల్గొన్న కార్యకర్తలు, అభిమానులు

ఎమ్మిగనూరు ఏప్రిల్ 18 విభారె న్యూస్..నియోజకవర్గ టిడిపి,బిజెపి,జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా బివి జయనాగేశ్వరరెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీగా బయలుదేరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, మాచాని సోమనాథ్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190